## పాఠము - 47

# (అల్లాహ్ నామాలను గౌరవించుట)

అల్లాహ్‌ను అగౌరవపరచే పేర్లు దాసులకు ఉంటే వాటిని మార్చవలెను. హజరత్ అబూ షురైహ్ (రజి అల్లాహు అన్హు) ఈ విధముగా ఉల్లేఖించెను: ఆయనను ప్రజలు అబుల్ హకం అని పిలిచెడివారు. దానికి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఆయనతో ఈ విధముగా పలికెను:

"నిర్ణయించువాడు అల్లాహ్‌యే, శాసనము కూడా ఆయనదే." అప్పుడు అబూ షురైహ్ (రజి అల్లాహు అన్హు) ఇలా పలికారు: "నా సంతతి వారు తమ విభేదముల పరిష్కారానికి నా వద్దకు వచ్చినప్పుడు నేను వారి మధ్య విభేదములను పరిష్కరించినప్పుడు వారు అంతా అంగీకరించెదరు." అప్పుడు ప్రవక్త (సఅసం)ఈ విధముగా తెలిపెను. "అది చాలా మంచి మాట. నీ సంతానములో ఎవరెవరు ఉన్నారు?" అని ప్రశ్నించిరి. అప్పుడు నేను "షురైహ్, ముస్లిం, అబ్దుల్లాహ్" అని తెలిపాను. ప్రవక్త పెద్ద కుమారుడెవరు అని అడిగెను. నేను "షురైహ్" అని తెలిపాను. అప్పుడు ప్రవక్త నన్ను "నీవు అబూ షురైహ్" అని పలికిరి. *(అబూదావూద్, ఇతరులు)*

## దీనిలో 3 ప్రకరణములు కలవు

1. అల్లాహ్ నామములు మరియు స్వభావములను పూర్తిగా గౌరవించవలెను. భావము తెలియకుండా ఇతరులకు ఆ పేర్లను వాడరాదు.
2. అల్లాహ్ నామాల గౌరవార్థం షిర్క్‌కు అనుగుణంగా ఉన్న పేర్లను మార్చివేయవలెను.
3. మారు పేరు (పిలువబడు పేరు) 'కునియత్' కొరకు పెద్ద కొడుకును ఎన్నుకొనుట.